ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 02.11.2024 సమయం.1.10 గంటలు

ముఖ్యాంశాలు

1. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సాధించలేని విజయాలు తమ ప్రభుత్వం సాధించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

2. ప్రభుత్వ పథకాలను అర్హులైన రైతులకు చేరవేసే బాధ్యత వ్యవసాయ అధికారులదేనని రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు.

3. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఈనెల 6 నుంచి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన చేపడుతోందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

4. ఈనెల 9, 10 తేదీల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి చెప్పారు.

**REVANTH REDDY**

గత పదకొండు నెలల తమ పాలనలో బీఆర్ఎస్ చీకటి పాలన పోయి , తెలంగాణ ఉదయపు సూర్యుడిలా ఉదయిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ట్వీట్ పై ప్రతిస్పందించారు. తమ హామీలన్నీ పవిత్రమైనవని , రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు , గ్యాస్ పై సబ్సిడీ , ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఆయన ఎక్స్ వేదికగా ప్రధానమంత్రికి తెలియజేశారు. రూ. 18వేల కోట్ల రైతు రుణమాఫీ చేశామని, స్కిల్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు నిర్మిస్తున్నామని, ఇవన్నీ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సాధించలేని రికార్డులని ట్వీట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణల్లో అభివృద్ధి, ఆర్థిక

పరిస్థితి అధ్వాన్నంగా ఉందని , వారి హామీలన్నీ అసత్యాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శిస్తూ ట్వీట్ చేసిన సంగతి తెలిసిందే.

X

**వ్యవసాయం: తుమ్మల**

ప్రభుత్వ పథకాలను అర్హులైన రైతులకు చేరవేసే బాధ్యత వ్యవసాయ అధికారులదేనని రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. హైదరాబాద్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ లో ఏర్పాటు చేసిన వ్యవసాయ అధికారుల శిక్షణా కార్యక్రమంలో మంత్రి ఈ రోజు వారికి దిశా నిర్దేశం చేశారు. కొత్తగా నియమితులయిన 140 మంది పైగా వ్యవసాయ అధికారులు ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతులను సంప్రదాయ సాగు విధానాల నుంచి మళ్లించి అధిక ఆదాయం వచ్చే పంటల సాగు వైపు మళ్లించేలా కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ రంగంలో రాష్ట్రాన్ని దేశం లోనే అగ్రగామిగా నిలబెట్టాలన్న ప్రభుత్వ సంకల్పంలో వ్యవసాయ అధికారులు భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు.

----- MSL

**పొన్నం ప్రభాకర్**

ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఈనెల 6 నుంచి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టబోతోందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ లో ఆ జిల్లా డిసిసి అధ్యక్షుడు , ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన కుల గణన సమగ్ర కుటుంబ సర్వేపై కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కులగణన సమయంలో కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు అధికారులకు సహకరిస్తూ ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని సూచించారు. కామారెడ్డి డిక్లరేషన్ లో కుల గణన చేసి బీసీ రిజర్వేషన్ల సంఖ్య పెంచుతామని చెప్పామని , దానికి

అనుగుణంగా ఈ ఏడాది ఫిబ్రవరి 4న కుల గణన పై మంత్రివర్గం తీర్మానం చేసిందన్నారు. ఈ తీర్మానం ప్రకారం ఈ నెల 30లోగా కులగణన పూర్తి చేస్తామని మంత్రి తెలియజేశారు.

పీటీసీ, కరీంనగర్

**<u>బీసీ కమిషన్- హన్మకొండ</u>**

రాష్ట్రంలో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన రిజర్వేషన్లపై బీసీ కమిషన్ బృందం ఈ రోజు హన్మకొండలో పర్యటిస్తోంది. బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ , సభ్యులు రాపోలు జయప్రకాశ్ , తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి ఆధ్వర్యంలో బిసి సంఘాల నుండి, ప్రజా ప్రతినిధుల నుండి అభిప్రాయాలు సేకరణ జరుపుతున్నారు.

పీటీసీ, వరంగల్

**<u>బీసీ కమిషన్ నల్లగొండ</u>**

రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు ఎల్లుండి నల్గొండ జిల్లాలో పర్యటిస్తారని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ పర్యటనలో ఉమ్మడి నల్గొండ జిల్లాకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందని, దీనికోసం బీసీ సంక్షేమ అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

పీటీసీ, నల్లగొండ

**<u>బండి సంజయ్</u>**

జగిత్యాల జిల్లాలోని మల్యాల నుండి మేడిపల్లి మండలానికి వెళ్లే రహదారి విస్తరణ పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ రోజు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి లో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని, రవాణా సమస్యలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం రహదారుల నిర్మాణం చేస్తోందన్నారు. 25 కోట్ల రూపాయిలతో ఈ రోడ్డు నిర్మాణ పనులు చేయనున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో  చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ,  జగిత్యా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పీటీసీ, జగిత్యాల

**<u>పశువైద్య శిబిరాలు</u>**

పశుసంవతర్ధక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు ఉచిత పశువైద్య శిబిరాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రీయ గోకుల్ మిషన్ సహకారంతో పాడి రైతుల కోసం ఈ శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ రోజు నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు జరిగే ఈ శిబిరాల్లో... దీర్ఘకాలంగా గర్భం దాల్చని పశువులకు చికిత్స     ,  కృత్రిమ గర్భదారణ ,  సూడీ పరీక్షలు , దూడలకు నట్టల నివారణ మందులు   ,  విటమిన్ ఇంజక్షన్లు ,  పాల దిగుబడి పెంచే ఖనిజ లవణాల మిశ్రమాలను పంపిణీ చేస్తారు.

డెస్క్

**<u>లాంచి ప్రయాణం</u>**

సోమశిల నుంచి శ్రీశైలం  ,  నాగర్జున సాగర్ నుంచి శ్రీశైలానికి లాంచి సేవలు నేటి నుంచి ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. నల్లమల పచ్చదనం, అందాలను వీక్షిస్తూ కృష్ణా నదిలో సాగే జల విహారానికి రాష్ట్ర పర్యాటక శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని పేర్కొన్నారు.

డెస్క్

CEO

రాష్ట్రంలో అదనంగా   551 పోలింగు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఓటర్ల జాబితా...తుది ప్రచురణ జనవరి 6న చేయనున్నట్లు చెప్పారు. ఓటర్ల స్పెషల్ సమ్మరీ రివిజన్

అనంతరం ముసాయిదా జాబితాను గత నెల 29 ప్రకటించాని , 551 పోలింగు కేంద్రలాను అదానంగా ఏర్పాటు చేయడంతో రాష్ట్రంలో ప్రస్తుతం 35 వేల 9 వందల పోలింగు కేంద్రాలు అయినట్లు చెప్పారు. ఈ నెల 9,10 తేదీల్లో ఓటర్ల నమోదు స్పెషల్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు, తమ పేర్లు చూసుకుని ఈ నెల 28 లోగా తమ అభ్యంతరాలు, దరఖాస్తులు చేసుకోవచ్చని CEO చెప్పారు. కాగా స్పెషల్ రివిజన్ లో 4 లక్షల 70 వేల పైగా యువత కొత్తగా తమ పేర్లను నమోదు చేసుకున్నారని CEO చెప్పారు. 4 లక్షల 14 వేల పేర్లు తొలగించినట్లు పేర్కొన్నారు.

---- MSL

**<u>FESA 2024:</u>**

ఫార్మా రంగంలో అగ్ని ప్రమాదాలు , నివారణ సంబంధిత అంశాలపై అతిపెద్ద సదస్సు- ఫైర్ , ఎలక్ట్రికల్, సెక్యూరిటీ అండ్ ఆటోమేషన్ (FESA), ఈనెల 7,8 తేదీలలో హైదరాబాదులోని HICC లో జరుగనుంది. ఫైర్ అండ్ సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ( FSAI) ఈ రెండు రోజుల సదస్సును నిర్వహిస్తుందని సంస్థ జాతీయ అద్యక్షులు శ్రీనివాస్ వల్లూరి చెప్పారు. హైదరాబాద్ లో విలేకరుతో మాట్లాడుతూ... వివిధ ఫార్మా కంపెనీలకు సంబంధించి 300 మంది నిపుణులు ఈ సదస్సులో పాల్గొంటారని చెప్పారు. ముఖ్యంగా ఇటీవలి కాలంలో హైదరాబాద్ లోని ఫార్మా కంపెనీలలో పలు అగ్ని ప్రమాదాలు జరగటంతో , సదస్సును హైదరాబాద్ లో నిర్వహించటానికి ప్రాధాన్యత ఉందన్నారు. సెమినార్‌తో పాటు ఏర్పాటు చేసే ప్రదర్శనలో 30 మందికి పైగా సంస్థలు తమ ఉత్పత్తులు , సేవలను ప్రదర్శిస్తాయని FSAI హైదరాబాద్ చాప్టర్ కార్యదర్శి చంద్రశేఖర్ కె తెలిపారు.

------ MSL

**<u>సదర్ సమ్మేళనం</u>**

హైదరాబాద్ నారాయణగూడలో ఏటా యాదవులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సదర్ సమ్మేళనానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సాయంత్రం 7 గంటల నుంచి రేపు తెల్లవారు జాము వరకు నిర్వహించే సదర్ సమ్మేళనంలో పాల్గొనేందుకు దేశంలోని పలు ప్రాంతాల నుంచి దున్నపోతులు విన్యాసాలు చేయడానికి నగరానికి చేరుకున్నాయి. మరోవైపు ఈసారి సదర్ ఉత్సవాల్లో ఛాంపియన్ ఎద్దులను కూడా చేర్చారు. కాగా , నారాయణగూడలోని వైఎంసీఏ చౌరస్తాలో నిర్వహించే సదర్ సమ్మేళనం నేపథ్యంలో రేపు తెల్లవారుజాము 3 గంటల వరకు నారాయణగూడ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని నగర అదనపు ట్రాఫిక్ కమిషనర్ విశ్వప్రసాద్ తెలిపారు.

డెస్క్

**<u>కురుమూర్తి జాతర</u>**

మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలంలో జరిగే కురుమూర్తి స్వామి జాతరకు వెళ్లే భక్తుల కోసం హైదరాబాద్ నుంచి ఈ నెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రత్యేక బస్సులు నడపాలని టీజీఎస్‌ఆర్టీసీ నిర్ణయించింది. ఎంజీబీఎస్ – ఆరాంఘర్ – మహబూబ్‌నగర్ మీదుగా జాతరకు వెళ్లే ఈ బస్సులకు www.tgsrtcbus.in వెబ్‌సైట్ ద్వారా ముందస్తుగా టికెట్లు రిజర్వు చేసుకోవచ్చని ఆర్టీసీ యాజమాన్యం తెలిపింది.

డెస్క్

**<u>BRS:</u>**

ప్రజాస్వామ్య తెలంగాణలో మళ్ళీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయని BRS కార్యనిర్వాహక అధ్యక్షులు కే. తారక రామారావు ఆరోపించారు. రాష్ట్రంలో అమలులోకి వచ్చిన నిషేధాజ్ఞలను సామాజిక మాధ్యమం X వేదికగా విమర్శిస్తూ , పదేళ్ళు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకున్న ప్రజలపై మళ్ళీ నిర్బంధాలు మొదలయ్యాయని ఆరోపించారు. ప్రజా సమాస్యలపై ప్రశ్నించినవారిపై కేసులు

నమోదవుతున్నాయనీ, హక్కులను అడిగితే బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్ధరణ కోసం పోరాడుతామని తారక రామారావు చెప్పారు.

------ MSL

**ఉర్దూ విశ్వవిద్యాలయం**

హైదరాబాద్ గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ విశ్వవిద్యాలయం వారి దూర విద్యా కేంద్రం నిర్వహిస్తున్న వివిధ డిగ్రీ , పీజీ, డిప్లొమా,సర్టిఫికెట్ల కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈనెల 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని దూరవిద్య కేంద్రం సంచాలకుడు ప్రొఫెసర్ రజావుల్లా ఖాన్ తెలిపారు.

డెస్క్

**రోడ్డు ప్రమాదం**

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణం పరిధిలో జాతీయ రహదారిపై ఈరోజు తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో 30 మందికి గాయాలయ్యాయి. వీరిలో నలుగురు పరిస్థితి విషమంగా ఉంది. రోడ్డు పక్కన నిలిపి ఉన్న ప్రైవేట్ బస్సును హైదరాబాదు నుండి విజయవాడ వెళ్తున్న టీజీఎస్ ఆర్టీసీ బస్సు వెనుకనుంచి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.

(Suryapet/PTC)

**NIMS**

హైదరాబాద్ నిమ్స్ లోని ప్లాస్టిక్ సర్జరీ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 9 వరకు చిన్నారులకు ఉచిత ప్లాస్టిక్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహిస్తారు. గ్రహణం మొర్రి , పుట్టుకతో వచ్చే పక్షవాతం , కాలిన, ప్రమాదవశాత్తు ఏర్పడ గాయాల మచ్చలతో బాధపడుతున్న 12 నుంచి 14 ఏళ్ల లోపు చిన్నారులకు ఉచితంగా చికిత్స అందిస్తామని ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ బీరప్ప తెలిపారు.

PN